

2లో

## నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి




శనివారం 6 డిసెంబర్ 2025
పేజీలు : 10



2లో

# నామినేషన్ల పర్వం ముగిసింది

## స్థానిక ఎన్నికల దిశగా రాజకీయ వేడి

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ నేటితో విజయవంతంగా ముగిసింది. మండలవ్యాప్తంగా అభ్యర్థులు,వారి అనుచరులు,కార్యకర్తల రద్దీతో పోలింగ్ కేంద్రాలు కిక్కిరిసిపోయాయి.ఉదయం నుంచే అభ్యర్థులు తమ ప్రతినిధులతో కలిసి తగిన పత్రాలను సమర్పించగా, చివరి గంటల్లో నామినేషన్ కేంద్రాల్లో ఉద్రిక్తత కూడని ఉత్సాహం నెలకొంది.



2లో

# ముగిసిన నామినేషన్లు

## మూడు పంచాయతీ లు ఏకగ్రీవం





# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

2లో




## వార్డ్ మెంబర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

**జహీరాబాద్, డిసెంబర్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరసంఘం మండలం కొల్లూరు గ్రామం 8వ వార్డ్ మెంబర్ గా బేగరి అంజప్ప ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ వారిని సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఉప సర్పంచ్ తనయుడు తల్లారి యాధుల్ , సోషల్ మీడియా అధ్యక్షులు దిగంబర్ గ్రామ మాజి సర్పంచ్ బస్వరాజ్ పటేల్, మాజి ఎంపీటీసీ రాజు, పార్టీ అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండు వాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే, మరియు చైర్మన్ ఆహ్వానించరు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీజేపీ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు



**జహీరాబాద్, డిసెంబర్ 05( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం కోహీర్ మండలం బిలాల్ పూర్ గ్రామానికి చెందిన పలు వురు కాంగ్రెస్ బీజేపీ పార్టీ లకు చెందిన నాయకులు మాజి బడంపేట రాచయ్య స్వామి ఆలయ చైర్మన్ రాజు స్వామి (బీజేపీ) కాంగ్రెస్ కి చెందిన భాస్కర్, తుల్జరామ్, నర్సింలు, సుధాకర్, రాజు, చిట్టి, లక్ష్మణ్, సాంసన్, స్వామి దాస్, నితీష్ కుమార్, రంజిత్, రాజు, బాబు, నాగరాజు, పురుషోత్తం, ధనరాజ్, పోచప్ప, రాజు, వేణు తదితరులు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి సర్పంచ్ నర్సింలు గ్రామ బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యం లో శుక్రవారం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ (ప్రజాజ్యోతి)** 05 డిసెంబర్ స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమం శుక్రవారం ముగిసినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి హాజర య్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వారి తరగతి గదులలో బోధిస్తున్నటువంటి విజ్ఞాన శాస్త్రాన్ని వంట పట్టించుకోని బయటి ప్రపంచాన్ని ఆ దృక్పథంతో గమనించి, వారు నేర్చుకున్న శాస్త్రీయ అంశాలను నిజ జీవితానికి అనవయించుకొని, వినూత్నంగా ఆలోచించి కొత్త కొత్త ఆవిష్కరణలకు బీజం వెయ్యాలని సూచించారు. ఈసారి విజేతలుగా నిలువని విద్యార్థులందరూ వచ్చే సంవత్సరం ఇదే కార్యక్రమానికి మరింత మెరుగుగా ప్రాజెక్టు తీసుకొని రావాలని, వచ్చేసారి విజేతలుగా నిలవాలి అని అన్నారు. విజేతలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు పాల్గొన్న విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించారు. అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన కార్యాలయ సిబ్బందిని వివిధ కమిటీల కన్వీనర్లను కో కన్వీనర్లను మరియు ఉపాధ్యాయ సంఘం బాధ్యులను ఆతిథ్యం ఇచ్చినందుకు వెస్లీ ఉన్నత పాఠశాల సిబ్బందిని యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమం ముగింపు సమావేశం లో మొత్తం 50 మంది



విజేతలకు ముఖ్య అతిధి సర్టిఫికెట్ మరియు శీల్డులు అందించారు. ఇందులో సైన్స్ ఫెయిర్ 7 సబ్ థీమ్స్ లో జూనియర్, సీనియర్ విభాగాల్లో మొదటి రెండో మూడవ బహుమతు లు మరియు ఇన్స్పైర్ లో 5 రాష్ట్ర స్థాయి ఎంపికలు, సెమినార్ విభాగం లో మొదటి, రెండెవ మూడవ, టి ఎల్ ఎం తయారీలో మొదటి, రెండవ బహుమతులు ఉన్నాయి.పాల్గొన్న అందరికి ( విద్యార్థులు, గైడ్ టీచర్లు ) పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందచేయ్యటం జరిగింది. మొదటి స్థానం పొందిన విజేతలు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జిల్లా పరిషత్ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు ,మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలి

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్5** మెదక్ జిల్లా నర్సాపూర్, శివంపేట, కౌడిపల్లి మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు స్వీకరించిన నామినేషన్ల వివరాలు, టీ–పోల్ ఎంట్రీ ప్రక్రియను అబ్జర్వర్ సమీక్షించారు. ఎన్నికల విధులకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయా అనే అంశంపై కూడా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజాస్వామ్య ప్రక్రియ పారదర్శకంగా, సమయబద్ధంగా పూర్తయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించాలని అబ్జర్వర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మూడు మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్లు..

## మూడు పంచాయతీ లు ఏకగ్రీవం

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05:** కొల్చారం సర్పంచిగా బిజెపి పార్టీ మద్దతుదారు కొల్చారం సర్పంచిగా టిఆర్ఎస్ పార్టీ మద్దతుదారు కరంట్ రాజాగౌడ్, బీజేపీ మద్దత్తు దారు పాల్వంచ రాజేందర్ గౌడ్,పోతనశెట్టిపల్లి సర్పంచ్‌గా బిజెపి మద్దతుదారు దయాకర్ గౌడ్, కిష్టాపూర్ సర్పంచ్ గా కాంగ్రెస్ మద్దతుదారు ప్రవళిక మల్లేశం గౌడ్, పైతర సర్పంచ్ గా టిఆర్ఎస్ మద్దతు దారు రవితేజ రెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ గా బిఆర్ఎస్ మద్దతుదారు దొడ్ల ఆంజనేయులు సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుశివప్ప గారి శ్రీశైలం, అప్పాజీపల్లి సర్పంచ్ గా టిఆర్ఎస్ మద్దతుదారు ధనురాజ్ , అంసాని పల్లి టి ఆర్ ఎస్ మద్దత్తు దారు అప్పాజీ పల్లి గీత రమేష్, కొంగోడు సర్పంచ్ అభ్యర్థి డీలర్ స్వామి తో పాటు పలువురు నాయకులు ఆయా గ్రామాలకు సర్పంచ్ నామినేషన్లు వేయడానికి. మేళ తాళాలతో, సన్నాయి రాగాలతో మద్దతు దారులను కూడగట్టుకొని నాయకులు భారీ ఊరేగింపుగా తరలి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. ఎవరికి వారే గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తూ కార్యకర్తల కొలాహలంతో హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చారు.కాగా పోతిరెడ్డి పల్లి, ఏటిగడ్డ మందాపూర్, వసూరాం తాండ పంచాయతీలు మూడు ఏకగ్రీవం అయ్యాయి. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డీసీఎం ఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్ర సేనా రెడ్డి,సంఘ మేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు నాయకులు ఉన్నారు.

# నామినేషన్ల పర్వం ముగిసింది

## స్థానిక ఎన్నికల దిశగా రాజకీయ వేడి

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 05:**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియ నేటితో విజయ వంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా అభ్యర్థులు, వారి అనుచరులు, కార్యకర్తల రద్దీతో పోలింగ్ కేంద్రాలు కిక్కిరిసిపో యాయి. ఉదయం నుంచే అభ్యర్థులు తమ ప్రతినిధులతో కలిసి తగిన పత్రాలను సమర్పించగా, చివరి గంటల్లో నామినేషన్ కేంద్రాల్లో ఉద్రిక్తత కూడని ఉత్సాహం నెలకొంది. ప్రధాన పార్టీలన్నీ తమ బలం అంచనా వేసుకుంటూ కీలక స్థానాలకు బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపా యి.కొన్ని స్థానాల్లో పోటీ మరింత ఆసక్తి కరంగా మారే అవకాశం కనిపిస్తోంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలు పూర్తయిన తర్వాత స్పష్టమైన పోటీ అభ్యర్థు ల పేర్లు ప్రకటిస్తామన్నారు అధికారులు తెలిపారు. మండలంలో ఓటర్లలోనూ ప్రచార ధోరణులు, స్థానిక సమస్యలపై హామీలతో రాబోయే రోజుల్లో రాజకీయ ప్రచారం వేడెక్కనుంది స్థానికులు అభిప్రాయ పడుతున్నారు, వాతావరణం పూర్తిగా ఎన్నికల మూడ్‌తో ప్రజలు కూడా అభ్యర్థుల పట్ల ఆసక్తి చూపుతు న్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ మద్దతు దారుడువారాల గణేష్, బిఆర్ఎస్ మద్దతుదారుడు రాజిపేట వెంక టేష్ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.

# శాంతియుత ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి



## మానేపల్లి గ్రామ సర్పంచ్ బరిలో అందులపల్లి శ్రీనివాస్

### మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రజాసేవ పథంలో శ్రీనివాస్

**వెల్దుర్తి ప్రజా జ్యోతి డిసెంబర్ 5** మండల కేంద్రంలోని మానేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అందులపల్లి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గ్రామానికి సేవ చేయాలనే నిజమైన దృక్పథంతోనే సర్పంచ్ బరిలోకి దిగానని, అవకాశమిస్తే మానేపల్లిని అభివృద్ధి బాటలో సాగించే దిశగా కృషి చేస్తానని అయన అన్నారు. గ్రామ శుభ్రత, తాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు, యువత అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాస్ గ్రామానికి నిజాయితీతో సేవ చేసే వ్యక్తి అని, అతనిని విజయవంతం చేసి మానేపల్లి అభివృద్ధికి అందరూ తోడ్పడాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు

## అంగన్వాడి సేవలు భేష్.. తహసిల్దార్ అశోక్





**కొండాపూర్ ప్రజా జ్యోతి**చేర్ల గోపులారం అంగన్వాడి సెంటర్‌ను తహసిల్దార్ అశోక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, ప్రాథమిక విద్య బోధన పద్ధతులు, పాఠ్యప్రణాళిక అమలు, టీచింగ్–లెర్నింగ్ మెటీరియల్ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. చార్ట్‌లో ఉన్న బొమ్మలు, ఆకారాలు, రంగులు వంటి విషయాలను ప్రశ్నించగా పిల్లలు వెంటనే సరైన సమాధానాలు చెప్పడం చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు చురుకుదనం, అభ్యసన పట్ల ఆసక్తి చూపుతున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం లోపల, బయట పరిశుభ్రత, వాతావరణం మెరుగ్గా ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోకుండా అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పోషకాహారం, విద్యా వనరులను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనసూయ, ఆయా వర్కర్ నిరూప, అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

## తుప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 05** మండల కేంద్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్‌ల చివరిదశ ప్రక్రియను తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ పత్రాలను అధికారి బృందం సమగ్రంగా పరిశీలించి, పలు సూచనలు జారీ చేశారు. ఇందులో భాగంగా ఆర్డీవో మాట్లాడుతూ నామినేషన్ దాఖల ప్రక్రియ నేటితో ముగుస్తుందని, రేపు నామినేషన్‌లపై అభ్యంతరాలు మరియు ఫిర్యాదులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా జరగడానికి ప్రతి ఓటరు, ప్రతి నాయకుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా, డబ్బు పంపిణీ వంటి కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఇప్పటికే పనిచేస్తున్నాయని అయన స్పష్టం చేశారు. 50 వేలకు మించి నగదు, మద్యం అనుమానాస్పదంగా తరలించిన పక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ అధికారులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి పంచాయతీ నామినేషన్ కేంద్రాలను పరిశీలన...

## తహసిల్దార్ కే శివ శ్రీనివాస్. కల్హే ర్.



**కల్హే ర్ 5. డిసెంబర్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లో గ్రామ పంచాయతీ సర్పంచ్ . వార్డుల మెంబర్ల నామినేషన్ ప్రక్రియ పనితీరుపై సంతృప్తి. వ్యక్తం చేస్తూ. విధులు నిర్వహిస్తున్న అధికారులతో చర్చించి ఏమైనా సమస్యలు ఉంటే వెనువెంటనే తమ దృష్టికి తేవాలని. నామినేషన్ పత్రంలో నిర్వహణ మరియు సిబ్బందిని పనితీరుపై సంతృప్తి చెందడం జరిగింది. సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కల్హేర్‌లోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సూచనలు జారీ చేశారు.. నారాయణఖేడ్ కలెక్టర్ ఉమా హారతి సందర్శించిన సందర్భంగా స్థానిక మండల తాసిల్దార్ కే శివ శ్రీనివాస్.. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు.. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్. అధికారులు ఉన్నతాధికారులు ఉన్నారు.

# నామినేషన్ కేంద్రం వద్ద అభ్యర్థుల గందరగోళం



**సిర్గాపూర్ డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో, ఎంపీడీవో ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కౌంటర్లో నామినేషన్ ప్రక్రియలు నామినేషన్ వేయడానికి వచ్చిన సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు మధ్యాహ్నం తర్వాత ఒకేసారి రావడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అక్కడికి ఎస్ఐ మహేష్ చేరుకొని అభ్యర్థులను జిపిల ద్వారా తీసుకొని టోకెన్ ఇచ్చి అందరిని నామినేషన్ తీసుకుంటామని అభ్యర్థులందరూ సమన్వయం పాటించాలని ఎస్ఐ చెప్పడం జరిగింది. అక్కడికి ఎమ్మార్వో కిరణ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ హేమంత్ ఎంపీడీవో శారదా దేవి స్థలాన్ని చేరుకొని అభ్యర్థులకు భరోసా ఇచ్చి నామినేషన్ కి వచ్చిన అభ్యర్థులందరినీ నామినేషన్ వేయిస్తామని భరోసా ఇవ్వటం జరిగింది. సీఐ వెంకట్ రెడ్డి నామినేషన్ కౌంటర్ చేరుకొని తోపులాటను కంట్రోల్ చేసి ఒకే ద్వారం ద్వారా అందరిని పంపిస్తాను అభ్యర్థులకు తెలపడం జరిగింది.



## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా
### సర్పంచ్ అభ్యర్థి దొడ్ల ఆంజనేయులు

కొల్చారం,(ప్రజాజ్యోతి): తుక్కాపూర్ గ్రామ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఓటు వేసి ఒక్కసారి సర్పంచ్ గా గెలిపించాలని బీఆర్ఎస్ మద్దత్తు అభ్యర్థి సర్పంచ్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం గ్రామంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఆంజనేయులు మాట్లాడుతూ... గ్రామంలోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. తను ఓటు వేసి సర్పంచ్ గెలిపిస్తే ఎమ్మెల్యే సునీతా రెడ్డి సహకారం తో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అయన వెంట నాయకులు రవీందర్, యాదగిరి,తదితరులు ఉన్నారు.

## అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా
### సర్పంచ్ అభ్యర్థి శ్రీశైలం



కొల్చారం,(ప్రజాజ్యోతి): తుక్కాపూర్ గ్రామ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఓటు వేసి ఒక్కసారి సర్పంచ్ గా గెలిపించాలని కాంగ్రెస్ మద్దత్తు అభ్యర్థి సర్పంచ్ శివ్వప్ప గారి శ్రీశైలం అన్నారు. శుక్రవారం గ్రామంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీశైలం మాట్లాడుతూ... గ్రామంలోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. తను ఓటు వేసి సర్పంచ్ గెలిపిస్తే ఆవుల రాజిరెడ్డి సహకారం తో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అయన వెంట నాయకులు విశ్వపతి,యాదగిరి, తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం
### సర్పంచ్ అభ్యర్థి సాయిరాం



మనోహరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి) మండలంలోని కొండాపూర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల తీరుస్తూ 24 గంటలు గ్రామంలో ఉండి పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని సాయిరాం, అన్నారు. యువ నాయకునిగా విద్య యువకులకు ఉద్యోగం పట్ల కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా నన్ను సాయిరాం కోరారు.

## డబ్బు ముఖ్యం కాదు గ్రామాభివృద్ధి ముఖ్యం...- విజయ రెడ్డి

మనోహరాబాద్, డిసెంబర్ 05 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ గ్రామం అభివృద్ధి కుంటుపడింది గ్రామ అభివృద్ధి లక్ష్యం కోసం కృషి చేస్తానని విజయ రెడ్డి అన్నారు. గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొండాపూర్ గ్రామంలో మహిళల కోసం పాటుపడతానని మహిళా మండల్ గ్రూప్ సభ్యులు మహిళా మండల్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విజయ రెడ్డి గుర్తు చేశారు. నన్ను గెలిపించి నాకు గెలుపుకు కృషి చేసిన గ్రామానికి రుణపడి ఉంటానని గ్రామంలో ఏ అభివృద్ధికైనా ముందుండి మహిళా సర్పంచ్ గా గ్రామానికి అభివృద్ధి సహకరిస్తానని శుక్రవారం, ఆమె మీడియాతో తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలు నా సమస్యగా తీసుకొని ముందుంటానని విజయ రెడ్డి హామీ ఇచ్చారు.

## నమ్మకాన్ని వమ్ము చేయను
### సర్పంచ్ గా ఆశీర్వదించిన ప్రజలకు రుణపడి ఉంటా
### ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
### ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పేరొళ్ల విమలమ్మ

కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05 : నాపై నమ్మకం ఉంచి ఎటి గడ్డ మందాపూర్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవం చేసినందుకు పేరొళ్ల విమలమ్మ కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నర్సాపూర్ నియోజకవర్గం శాసన సభ్యులు సునీతా లక్ష్మా రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామ పెద్దల సహకారం తో అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. నాయకులు పి విష్ణు వర్ధన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ గా ఆశీర్వదించిన ప్రజలకు రుణపడి ఉంటా
### రాజిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
### ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ వజ్జల లతా శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి



కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05 : నాపై నమ్మకం తో పోతిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవం చేసి నందుకు వజ్జల లతా శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామ పెద్దల సహకారం తో అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. నాయకులు శ్రీనివాస్ గౌడ్, సంఘమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
### సర్పంచ్ అభ్యర్థి ధన్ రాజ్



కొల్చారం,(ప్రజాజ్యోతి): అప్పాజీపల్లి గ్రామ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఓటు వేసి ఒక్కసారి సర్పంచ్ గా గెలిపించాలని బీఆర్ఎస్ మద్దత్తు అభ్యర్థి సర్పంచ్ ధనరాజ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ధనరాజ్ మాట్లాడుతూ... గ్రామంలోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. తను ఓటు వేసి సర్పంచ్ గెలిపిస్తే ఎమ్మెల్యే సునీతా రెడ్డి సహకారం తో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అయన వెంట మాజీ సర్పంచ్ యాదగిరి,తదితరులు ఉన్నారు.

## ఆశీ ర్వదించండి ఆలోచించి ఓటేయండి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ అభ్యర్థి సంగమేశ్వర్ పాటిల్



నారాయణఖేడ్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని తొర్నల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సంగమేశ్వర్ పాటిల్ నాకు భారీ మెజారిటీతో గెలిపించాలని తొర్నల్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి తెశారు. ఆశీర్వదించండి ఆలోచించి ఓటేయండి తొర్నల్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. రాజకీయ, సామాజిక సమీకరణాల్లో భాగంగా అవకాశం దక్కని ఆశావాహులు ఎవరు కూడా నిరాశపడవద్దని. రాబోయే రోజుల్లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, సముచిత స్థానం వస్తుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.